
## సబ్బండ వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**గజ్వేల్, జనవరి 3 (ప్రభాతవార్త):**
బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలోనే రెండు గ్యారంటీలను అమలుచేసి 4 గ్యారంటీల అమలు కోసం కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆరు గ్యారంటీలను ప్రవేశపెట్టి అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునేలా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ గొప్పతనమన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో అభయహస్తం కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అధికారులు తప్పనిసరిగా వారికి కేటాయించిన కేంద్రాలలో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## 5న జాబ్ మేళా

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:** జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వందన బుధవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. రిలయన్స్ జియో టీం కంపెనీలో 50 ఉగ్యోగాల భర్తీకి 5న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు కార్యాలయంలోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా కొనసాగుతుందన్నారు. 18 సంవత్సరాల నుంచి 30సంవత్సరాల మధ్యలో ఉన్న ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, డిప్లమా విద్యార్థులు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చున్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి 10,500 నుంచి 21వేల రూపాయలను వేతనం అందిస్తారన్నారు. ఆసక్తి గల అబ్యర్థులు ఈ నెల 5న నిర్ణీత సమయంలోగా తమ విద్యార్హత ధృవపాత్రాలు, ఎస్ఎస్సి మెమో, ఆదార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాల జిరాక్సు పత్రాలలో జాబ్ మేళాలో పాల్గొనాలని అధికారి వందన పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 08455-271010ను సంప్రదించాలన్నారు.

## జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పని చేద్దాం

**-అధికారులతో జిల్లా కలెక్టర్ శరత్**



కలెక్టర్ శరత్‌ను సన్మానిస్తున్న జిల్లా అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:**
జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టర్ చందర్‌లో ఆంగ్ల నూతన సంవత్సరం 2024ను పురస్కరించుకుని జిల్లా అధికారులు కలెక్టర్ శరత్‌ను కలుసుకుని నూతన సంవత్సం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ అధికారులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చుకోవడం తథ్యమన్నారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురిలను మర్యాద పూర్వకంగా కలుసుకుని హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు సురేష్ మోహన్, శ్రీనివాసరావు, ఎల్లయ్య, మోహన్‌రెడ్డి, సంధ్యారాణి, ఫిరంగి, సతీష్ కుమార్, బలరాం, తుమ్మ ప్రసాద్, నరసింహారావు, వసంత కుమారి, విజయలక్ష్మి, సుగుణ భాయి, డిఎల్పిలో సతీస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన జిల్లా కలెక్టర్

**-విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం**



కేజీబీవీలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

**అల్లాదుర్గం, జనవరి 3, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఆకస్మికంగా తనఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలసి నేలపై కూర్చుని సహపంక్తి భోజనం చేశారు. నిత్యం భోజనం ఇలానే పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. విద్యార్థులు నిత్యం పెరుగు, కర్రీ పప్పు బాగా తినాలని సూచించారు. క్రమ శిక్షణతో విద్యను ఆర్జించి ఉన్నతులుగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో వంద శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అయ్యేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ అధికారి టి సాయిబాబా, డీఈఓ రాధాకృష్ణ, మండల ప్రత్యేక అధికారి కరుణ, తహసీల్దార్ సతీస్‌కుమార్, ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ సయ్యద్, ప్రభాకర్, అల్లాదుర్గం సర్పంచ్ అంజి యాదవ్, ఎంపిటిసి సభ్యులు జెమినీ బాయి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా వల్లూరి క్రాంతిని సంగారెడ్డికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు కలెక్టర్‌గా డాక్టర్ శరత్ జిల్లాలో పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. రాష్ట్రంలో ఐఎఎస్ అధకారులను ప్రభుత్వం బదిలీ చేయడంలో భాగంగా ఇంత వరకు కలెక్టర్‌గా సేవలు అందించిన శరత్‌ను రాష్ట్రట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీగా బదిలీ చేయగా గద్వాల్‌లో కలెక్టర్‌గా విధులు నిర్వహించిన వల్లూరి క్రాంతిని సంగారెడ్డి కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ శరత్ జిల్లా కలెక్టర్‌గా 2022 జూన్ 18 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో సేవలు అందించారు.

## దుబ్బాక అభివృద్ధే నా లక్ష్యం

**-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), జనవరి 3, ప్రభాతవార్త:**
దుబ్బాక అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం దుబ్బాక మండలంలోని పోతరం, గంబీర్‌పూర్, అచ్చుమాయిపల్లి గ్రామాలల్లో 4ఎల్ మలన్న కాల్వల నిర్మాణ పనులను పరిశీలించారు. పలు కారణాలతో పెండింగ్‌లో ఉన్న నిర్మాణ పనులను వేగవంతగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దుబ్బాక పట్టణంలో పోస్టు ఆఫీస్ నుండి రాజక్కపేట వరకు గల ఆర్అండ్‌బి రోడ్డు పనులను పరిశీలించి, కేసిఆర్ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేశారు. అలాగే అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని జనత ఆస్పత్రి, శ్రీరామలింగా సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక అభివృద్ధే నా లక్ష్యమన్నారు. కేసిఆర్ ఆశీర్వదంతో దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి కమిషనర్ బక్కి వెంకటయ్య, గ్రామాల సర్పంచులు గడిల్ల జనార్ధన్ రెడ్డి, కరికె భాస్కర్, పోతనక రాజయ్య, మండల పార్టీల అధ్యక్షులు బానల శ్రీనివాస్, జీడిపల్లి రవి, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, పంజాల శ్రీనివాస్ గౌడ్, చింతల కృష్ణ, సంద సిద్దిరాములు, స్వామి, దేవరాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్**

**మెదక్ అర్బన్, జనవరి3 ప్రభాతవార్త:**
ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని గీతా జూనియర్ కాలేజీలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సును సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ సుభాష్ చంద్రబోస్, సీఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ జాగరూకత దివాస్ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ప్రజలు ఆశ, భయం వల్ల సైబర్ నేరాలకు గురవుతున్నారని, సైబర్ నేరాలు అంటే ఏమిటి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల గురించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ లేదా సైబర్ క్రైమ్.జీవోవీ.ఇన్/ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం కళాశాల వారి తరపున పోలీసు అధికారులను శాలువాలతో సత్కరించడం జరిగింది. అలాగే జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన గీతా కళాశాలకు చెందిన విద్యార్థిని స్ఫూర్తిని శాలువాతో సత్కరించి చిరు కానుక అందజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సతీష్, గీతా కళాశాల కరస్పాండెంట్ ప్రసాదరావు, ప్రిన్సిపాల్ సాయిరాం, సెక్టోరల్ ఆఫీసర్ సతీష్‌కుమార్, ఇతర పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

## జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**



కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టిఎన్జీవో నాయకులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్దిపేట కలెక్టరేట్‌లో బుధవారం నూతన స ంవత్సర శుభాకాంక్షలు వెల్లువేత్తాయి. 2024 అంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్‌లో వివిధశాఖలకు చెందిన అధికారులతో పాటు జిల్లా టిఎన్జీవోస్ అధ్వర్యంలో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ అర్డీఓ బన్సీలాల్, వివిధశాఖల అధికారులు కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందజేస్తూ రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని సూచించారు.

**టిఎన్జీవోస్ అధ్వర్యంలో..**
తెలంగాణ నాన్ గెజిటెడ్ అఫీసర్స్ యూనియన్ జిల్లా అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలను కలెక్టరేట్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరం ఎలాగైతే ఉద్యోగులు పని చేసి జిల్లాకు అవార్డులు తెచ్చిపెట్టారో అలాగే ఈ సంవత్సరం కూడా మంచిగా పని చేసి జిల్లాకు అన్ని రంగాలలోఅవార్డులు తెవాలని కలెక్టర్ సూచించారు. టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రంరెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో అందరం కలిసి కట్టుగా పని చేసి జిల్లాకు మంచి పేరు తేస్తామన్నారు. రాష్ట్రంలో, దేశంలో జిల్లాను అదర్శవంతమైన జిల్లాగా నిలుపడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్,వినయ్‌కుమార్, సుజాత, నరేష్, నగేష్, శశిధర్, లింగం, కలెక్టరేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



అల్లాదుర్గం ప్రజా పాలనను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అల్లాదర్గం, జనవరి 3, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే 5 గ్యారంటీ పథకాల మంజూరు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బుధవారం మెదక్ జిల్లా మండల కేంద్రమైన అల్లాదుర్గంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభను కలెక్టర్ పరిశీలించి ప్రజలు అందచేసిన ధరఖాస్తులను పరిశీలించారు. అల్లాదుర్గంలో 1135, ముస్లాపూర్‌లో 513 ధరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ శంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 6వ తరీఖు వరకు ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ధరఖాస్తు దారులకు అధికారులు ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాలన్నారను. ప్రజలు తమ సందేహాలను అధికారుల దృష్టికి తీసుకుపోతే నివృతి పరుస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయితీ రాజ్ అధికారి టి సాయిబాబా, డీఈఓ రాధాకృష్ణ, మండల ప్రత్యేక అధికారి కరుణ, తహసీల్దార్ సతీస్‌కుమార్, ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ సయ్యద్, ప్రభాకర్, అల్లాదుర్గం సర్పంచ్ అంజి యాదవ్, ఎంపిటిసి సభ్యులు జెమినీ బాయి, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**



డీలర్లకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

**జగదేవ్‌పూర్, జనవరి 3 (ప్రభాతవార్త):**
ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల వ్యాపారం నిర్వహించే డీలర్లు చట్టాలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ట్రేడర్స్‌లో మండల వ్యవసాయాధికారి వసంతరావు ఆధ్వర్యంలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ మాట్లాడుతూ డీలర్లు అందరూ ఈ-పాస్ యంత్రం ద్వారానే ఎరువులను విక్రయించాలని, అదేవిధంగా ఈ-పాస్ యంత్రంలో దుకాణాలలోని నిల్వలను ప్రతిరోజు సరిచూసుకోవాలని సూచించారు. లైసెన్స్‌లను దుకాణంలో కనిపించేలా ఏర్పాటు చేసుకోవాలని, లైసెన్స్ రెన్యువల్‌ను సకాలంలో చేసుకోవాలని, ఎంఆర్‌పి ధరలకు మించి అమ్మకూడదని, అలా అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతులకు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయిస్తే తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో ఎరువులు విక్రయించవద్దని అన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల చట్టాల గురించి పూర్తిస్థాయిలో డీలర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు నాగరాజు, శేఖర్, విజయ్ కుమార్, శివకుమార్, మహిపాల్, ప్రసాద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## డంపింగ్‌యార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జనవరి 3 (ప్రభాతవార్త):**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పిడిచెడ్ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డును మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిచెత్త పొడిచెత్త సేకరణ, డంపింగ్ యార్డులో ఉన్న ఎఫ్ఎస్‌టిపి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ ఏఈ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## సావిత్రి భాయి పూలే 193వ జయంతి



సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు/కొమురవెల్లి, జనవరి 3, ప్రభాతవార్త :**
చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ అధ్వర్యంలో సావిత్రి భాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, త్యాగశీలి సావిత్రిబాయి పూలే అని జంగిటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సావిత్రి భాయి పూలే త్యాగాలను స్మరించుకుంటూ పురుషులతో సమానంగా స్త్రీలు చదువుకోవాలన్నారు. అంటరానితనం పోవాలని అందరికీ విద్య కావాలని కోరుతూ పాఠశాలలు స్థాపించి స్త్రీలకు చదువు చెప్పడంలో ముందు వరుసలో అమె నిలిచారని వివరించారు. చదువే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. సావిత్రిభాయి పూలే జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కాముని ఉమేష్‌చంద్ర,బట్టు లింగం, నెమలి సుభాష్. బిఆర్ఎస్ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, మిట్టపల్లి గణేష్, తడక మద్ల శ్రీకాంత్, కొత్త శంకర్, రాజ లిం గం, బబ్బురు బాలక్రిష్ణ, రాజశేఖర్‌రెడ్డి, కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**కొమురవెల్లిలో..**
మండల పరిధిలోని ఐనాపూర్‌లో బుధవారం భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే 193 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తినీ శారద, ఐద్వా మహిళా సంఘం నాయకులు పుల్లంపల్లి నర్సవ్వ, తేలు నవ నీత, కనకయ్య,మంజుల, లక్ష్మీ,అంజలి, రజిత, అన సూయ తదితరులు పాల్గొన్నారు.



ఐనాపూర్‌లో సావిత్రిభాయ్ పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:**
రానున్న మార్చి మాసంలో జరుగనున్న 10వ తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని, అందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కలెక్టర్ శరత్ తన చాంబర్‌లో జిల్లా విద్యాశాఖ తయారు చేసిన పదవ తరగతి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక బుక్ లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విద్యా శాఖ తయారు చేసిన 10వ తరగతి ప్రత్యేక కార్యచరణ బుక్‌లెట్ మంచి ఫలితాలు సాధించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు పాఠశాలలను దత్తత అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను ఆచరిస్తూ మంచి ఫలితాలను అందుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈఓ ఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి విజయ కుమర్, డిసిఈబి అధికారి లింబాజీ, జిల్లా అధికారులు, డిఆర్‌ఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



10వ తరగతి ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శరత్

## సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లలందరూ ఐక్యంగా ఉన్నారు

**-అవిశ్వాస తీర్మాణం పెట్టే ప్రసక్తే లేదు**

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు నాయకత్వంలోనే పని చేస్తాం**

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లందరూ ఐక్యంగానే ఉన్నారని మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టే ప్రసక్తేలేదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు ధర్మవరం బ్రహ్మం, రెడ్డి విజయేందర్‌రెడ్డి, సాయి ఈశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఉదర మణిదీప్‌రెడ్డి, ఎం.డి.వజీర్, శ్రీనివాస్ యాదవ్‌లు తెలిపారు. బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు వెంటే సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఉంటారని పేర్కొన్నారు. హరీష్‌రావును కాదని స్వంత నిర్ణయాలు తీసుకునే ప్రసక్తి లేదన్నారు. గత నెల 31న కొంత మంది కౌన్సిలర్లు రిసార్ట్‌లో దావత్‌కు వెళ్లారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం పెట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పిన వారిని గుర్తించి పార్టీ పరంగా చర్యలు తీసుకుంటమన్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును కాదని ఎవరూ కూడా అవిశ్వాస తీర్మాణం పెట్టారని పార్టీని కూడా వీడే ప్రసక్తి లేదన్నారు. అందరం కలిసికట్టుగా హరీష్‌రావు నాయకత్వంలో పని చేస్తూ రాబోయే పార్లమెంటు ఎన్నిక ల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతామన్నారు.

## లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్‌గా జగదీశ్వర్

**న్యాల్‌కల్, జనవరి 3, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేసన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కీలె జగదీశ్వర్ (హద్నూర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు)ను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైద్రాబాద్‌లోని పిఆర్‌టియు భవన్‌లో బుధవారం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌కు రాష్ట్ర శాఖ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. తన నియమాకానికి చొరవ తీసుకున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఆర్గనైజింగ్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులకు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రిని సన్మానించిన టిఎన్‌జిఓ నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాను జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి, జిల్లా అడిషనల్ ఎస్‌పి టి అశోక్‌లను బుధవారం టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులుఎండి జావిద్ అలీ సమక్షంలో నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి వెంకటరెడ్డి, కోశాధికారి జి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి యం నర్సింలు, రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజకుమారి,కసిని మమత, మహిళా ఉపాధ్యక్షురాలు సుధామణి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండీ ఖాజా గౌస్ మోయినోద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, శ్రీనివాస్, విజయకుమార్, షకీల్, శ్రీకాంత్ గౌడ్, ఫోరం అధ్యక్షులు మహేష్, కంది కృష్ణ, శివరాజన, రవికృష్ణ, యాదవరెడ్డి, ఆనంద్, దుర్గేష్, గోపాల్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ కేజిబివి, ఆదర్శ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**- అసంపూర్తి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు**



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

**టేక్మాల్,జనవరి 3, ప్రభాతవార్త:** టేక్మాల్ కేజిబివి, ఆదర్శ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులను, ఆద్యాపక బృంధాన్ని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఆట స్థలం లేక పోవడం, ఆదర్శ పాఠశాల భవనం అసంపూర్తిగా ఉండటంతో చాల ఇబ్బందులకు గురౌతున్నమని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఉన్న అ సంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని సంబందీత కాంట్రాక్టర్‌కు ఆదేశాలను జారీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం చూపితే చర్యలు తప్పవని హెచ్చంచారు. ఈయన వెంట జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేకాధికారి సాయిబాబా,తహాశీల్ధార్ క్రిష్ణ, ఆదర్శ పాఠశాల ప్రిన్స్‌పాల్ కరుణకర్‌రెడ్డి, ఆధ్యాపాకులతో పాటు తదితరులున్నారు.


## అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



సిఎం రేవంత్‌రెడ్డిని శాలువాతో సత్కరిస్తున్న టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సిఎం ఎనుములు రేవంత్‌రెడ్డి సూచించినట్లు టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం .డి.ఇమామ్(అత్తు)లు తెలిపారు. హైదారాబాద్‌లో బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరు గ్యారెంటీలపై ప్రజల్లో నమ్మకం కలిగించాలని సిఎం సూచించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతుందని సిఎం చెప్పినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, నజ్జు తదితరులు ఉన్నారు.

## అయోధ్య అక్షింతల పంపిణీ



అక్షింతలు తీసుకవస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని భారత్‌నగర్ యోగిలింగేశ్వర స్వామి శివాలయం వద్ద బుధవారం రామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకం పుష్పలత లక్ష్మణ్, మానస, స్రవంతి, పద్మ, కాచం కాశీనాథ్, పురం శ్రీనివాస్, దొడ్డ లక్ష్మణ్, కాపర్తి నరేష్, గోపిశెట్టి ప్రకాష్, మాడిశెట్టి ధీరాజ్, దయాకర్, శ్రావణ్, గోపిశెట్టి కైలాసం, కన్యస్వామి, ఫొటోగ్రాఫర్ సూర్యనారాయణ, గుడి పూజారులు, యోగిలింగేశ్వరస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిపియుఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మిరుదొడ్డి, జనవరి 3, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యా సంఘం మిరుదొడ్డి శాఖ అధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉన్నత పాఠశాలలో బుధవారం అవి ష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లోకేష్, చంద్రశేఖర్, మల్లేశం,కిష్టారెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీ నివాస్, రాజిరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో ప్రజాపాలన కార్యక్రమం దృశ్యం



పాతూరులో ప్రజా పాలన దృశ్యం



సింగన్నగూడలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిపి లావణ్య



గజ్వేల్‌లో రికార్డులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



బెజుగామలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంపిడిఓ



తెల్లాపూర్ 11 వార్డులో దరఖాస్తులను స్వీకరిస్తున్న డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు



చాట్లపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహాసీల్దార్ శ్రావణ్‌కుమార్



నంగునూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న దృశ్యం

# ఆరు గ్యారంటీల దరఖాస్తులకు విశేష స్పందన

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్‌రూరల్,జనవరి3,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన నాలుగవ రోజున ప్రజల నుండి మంచి స్పందన లభించింది,ఈ కార్యక్రమంలో 17వ వార్డులో బుధవారం రోజున 250మంది తమ దరఖాస్తులను సమర్పించుకున్నారు. సోమవారం,మంగళవారం సెలవు రోజులు ఉన్నందున ఈ రోజున ప్రజలు హాజరై తమ దరఖాస్తులను అందచేశారు.కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వల్లపు రాజు,నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్,స్పెషల్ ఆఫీసర్ భవానిరాజ్,అంగన్వాడి టీచర్ మయూరి,సెక్యూరిటీ పోలీస్ అధికారి మయూరి తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో**

**మర్కుక్, జనవరి 3 (ప్రభాతవార్త):** అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందుతాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరంలేదని మండల ప్రత్యేకాధికారి కౌసల్యాదేవి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని పాతూరు, దామరకుంట, గంగాపూర్, యూసుఫ్‌ఖాన్‌పల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 6వ తేదీ వరకు అవకాశం ఉందని, ప్రతి కుటుంబం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఎస్ఐ శంకర్, ఏఓ నాగేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు అరుణ నర్సింలు, గాయత్రి బాల్ నర్సయ్య, గడ్డం ప్రసాద్, ఏఈఓ సుధీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, దామరకుంట కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింలు, నాయకులు వనం ఆంజనేయులు, నాగిరెడ్డి, నర్సింలు, వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో**

**ములుగు, జనవరి 3 (ప్రభాతవార్త):** నూతన ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఎంపిపి లావణ్య అంజన్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం ములుగు మండల పరిధిలోని కొక్కొండ, సింగన్నగూడ, మామిడ్యాల, బహిలంపూర్ గ్రామాల్లో అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను ప్రజల నుండి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి స్వీకరించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్ మున్సిపల్‌లో..**

**గజ్వేల్, జనవరి 3 (ప్రభాతవార్త):** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 2, 4 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లతో కలిసి అభయహస్తం కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు వార్డులో ఉన్న ప్రతి ఒక్క అధికారి అందుబాటులో ఉండి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. అనంతరం 4వ వార్డులో సంబంధిత రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట 2వ వార్డు కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, 4వ వార్డు అధ్యక్షుడు ఎక్కలదేవ్ కనకయ్య, మండల మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజ్గర్ తదితరులు ఉన్నారు.

**బెజుగామలో...**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో ప్రజా పాలన కేంద్రాన్ని ఎంపిడిఓ మశ్చేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీల అమలు కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెల్లాపూర్ మున్సిపాలిటీలో..**

**రామచంద్రాపురం, జనవరి 3, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకోవాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు అన్నారు. బుధవారం తెల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో ప్రజల పాలన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సభలో పాల్గొన్న డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, కమిషనర్ సమ్మయ్య, ప్రత్యేక అధికారి మాణిక్యం, కొల్లూర్ సిఐ సంజయ్‌కుమార్, కౌన్సిలర్ చిట్టి, ఏఈఈ సంజయ్, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రవీందర్, అక్రమ్, మాజీ వార్డు సభ్యులు కావలి రాములు, సంగెం పెంటయ్య, తలారి విష్ణు, వినోద్‌కుమార్, గాండ్ల శ్రీనివాస్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో..**

**జగదేవ్‌పూర్, జనవరి 3 (ప్రభాతవార్త):** గ్రామంలోని ప్రజలందరూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి అభయహస్తం ఆరు గ్యారంటీల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జగదేవ్‌పూర్ తహాసీల్దార్ శ్రావణ్‌కుమార్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను అర్హులైన వారు ప్రజా పాలన కేంద్రాలలో సమర్పించాలని అన్నారు. ఈనెల 6 వరకు దరఖాస్తులను తీసుకుంటారని ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు న్యాలమడుగు హనుమంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వం ఏర్పాటైన కొన్ని రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, స్థానిక ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, కాంగ్రెస్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, బాపురెడ్డి, పానుగంటి రాజు, పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆశ వర్కర్ మమత, సిఏ సుదర్శన్, ఎఫ్ఏ లక్ష్మణ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

**నంగునూర్ మండలంలో..**

**నంగునూర్, జనవరి 3, ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమంలో 5 గ్యారెంటీల అభయభహస్తం కింద బుధవారం మండల పరిధిలోని అప్పలాయచెరువు, పాలమాకుల గ్రామాలలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పాలమాకుల గ్రామంలో 702, నాగరాజుపల్లిల 179, అప్పలాయచెరువులో 148, మగ్దంపూర్‌లో గ్రామంలో 395 దరఖాస్తులు వచ్చాయని తహశీల్దార్ అనిల్‌కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ తెలిపారు. ఈనెల 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్హులైన పేద వారు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవులపల్లి యాదగిరి, గంప మహేందర్‌రావు, రంగు అశోక్‌గౌడ్, రాములు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**అక్బర్‌పేట-భూంపల్లి మండలంలో..**

అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం, బేగంపేట, కూడావెల్లి గ్రామాలలో బుధవారం ప్రజా పాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీల కింద దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, జయంత్,అంజుగౌడ్,బిక్షపతి,ఉమారాణిబాలగౌడ్, బిక్షపతి, అనసూయ ప్రతాప్,సుగుణ నర్సింలు,వెంకటస్వామిగౌడ్, గజభీంకర్ అశోక్,యాదవరెడ్డి, రాజు, చంద్రశేఖర్, ఎల్లంగౌడ్, సతీష్, కనకయ్య, చంద్రం, పవన్, బాబు, మహేందర్, నవీన్, బాల్‌నర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



.సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్‌బుక్కులు,పెన్నుల పంపిణీ చేసిన చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న



చేబర్తిలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**హుస్నాబాద్ పట్టణంలో..**

**హుస్నాబాద్,నవరి3.ప్రభాతవార్త :** సంఘసేవకురాలు,తొలిమహిళా ఉనాధ్యాయురాలు అయిన సావిత్రిబాయిపూలే జయంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని జడ్‌పి బాలురపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందరన:బగా పాఠశాలలో విద్యార్థులకు నొట్‌పుసనతకాలను,పెన్నులను బహుకరించారు.స్త్రీల విద్యాభివృద్ధికి,వారి హక్కుల కోసం పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బూట్ల రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో**

**మర్కుక్, జనవరి 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని చేబర్తిలో మహనీయుల ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, మహనీయుల విగ్రహాల ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, ఉత్సవాల కమిటీ కన్వీనర్ జాలని యాదగిరి, కో-కన్వీనర్ కనకరాజులు హాజరై మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వామి, ఏఎంసి మాజీ డైరెక్టర్ రాందాస్‌గౌడ్, నాయకులు జాలని బాల్‌నర్సయ్య, చిన్ని కృష్ణ, సారధి ఫౌండేషన్ చైర్మన్ శేఖర్‌గుప్త, ఉపాధ్యాయులు నర్సింలు, స్వాతి, యువజన సంఘాల నాయకులు కనకయ్య, భాస్కర్, అనిల్, రాజు, బాలకృష్ణ, రాంబాబు, బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో ఉత్తమప్రతిభ కనబర్చిన విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 3, ప్రభాతవార్త :** (రాష్ట్ర స్థాయి మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్)మై గురు అకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన మాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్‌కు చెందిన శ్రీవాణి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చారు. పదో తరగతి మొదటి బహుమతి అర్.ఐశ్వర్య, 9వ తరగతి మొదటి బహుమతి కె.కావ్య, ద్వితీయ బహుమతి జే.శివనందిని, 8వ తరగతి మొదటి బహుమలి జి.విగ్నేష్‌రెడ్డి, రెండవ దీపక్, 7వ తరగతిలో ప్రథమ దీక్షిత, ద్వితీయ జి.ఫణింద్రనందన్, 6వ తరగతిలో ప్రథమ ఎస్.షేర్విల్, ద్వితీయ అభినవ్, 5వ తరగతిలో ప్రథమ ఎం.సహస్ర, ద్వితీయ ఎస్.సిరిజలు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి

**బెజ్జంకి, జనవరి 3, ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలోని రాజీవ్ రహదారిపై చోటు చేసుకుంది. మృతదేహాన్ని గ్రామ సర్పంచ్, గ్రామస్తుల సహకారంతో సిద్దిపేట మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని వివరాలు తెలియరాలేదన్నారు. గోధుమ రంగు ప్యాంటు,బ్లూ కలర్ చొక్కా ధరించి ఉన్నడని వయస్సు సుమారు 35 యేండ్లు ఉంటాడని తెలిపారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే బెజ్జంకి పోలీసు స్టేషన్‌లో లేదా 8712667324, 8712667455 నంబర్లను సంప్రదించాలన్నారు.

## వెదజల్లే పద్దతితో అధిక దిగుబడులు

**-జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**

**జగదేవ్‌పూర్, జనవరి 3 (ప్రభాతవార్త):** వరిపంట సాగులో వెదజల్లే పద్దతి ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో అయ్యమ్మగారి సత్యనారాయణ అనే రైతు వెద (డ్రమ్‌సీడర్) పద్దతిలో సాగుచేసిన వరి పంటను మండల వ్యవసాయాధికారి వసంతరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెద పద్దతి ద్వారా పంట కాలపరిమితి తగ్గించుకోవచ్చని, కూలీల కొరత తగ్గి పెట్టుబడి తగ్గుతుందని, మంచి దిగుబడి కూడా పొందవచ్చని తెలిపారు. రైతులందరూ ఈ వెద పద్దతిలో వరి పంటను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కలీల్, రైతులు బాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



దౌలాపూర్‌లో వరి సాగును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

## ప్రజా పాలనను సద్వినియోగ పర్చుకోండి

**-జిల్లా కలెక్టర్ రాజార్షిషా**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజార్షిషా

**టేక్మాల్,జనవరి 3, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు గ్యారంటీల కోసం ఆర్హులైన వారందరు ధరఖాస్తూ చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. బుధవారం టేక్మాల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగ్యారంటీల పథకాలకు ప్రజలు ఎలా ధరఖాస్తూ చేసుకోవాలో క్లుప్తంగా తెలియజేశారు.రేషన్ కార్డు లేనివాళ్లు, అధనంగా కార్డులో చేరిక కోసం రేపటి నుంచి ధరఖాస్తూ ఫారాలను అందజేస్తామన్నారు. గ్రామాల్లోనజరుగుతున్న గ్రామాల్లోనమీసేవ నిర్వహాకులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం వెంకటాపూర్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధీత అధికారులను అదేశాలను జారీ చేశారు.

## రెవెన్యూ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు



మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 3, ప్రభాతవార్త :** రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ కార్పోరేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని బుధవారం హైదారాబాద్‌లో సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అయన వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రిని కలిసిన నాచగిరి ఈఓ

**వర్గల్, జనవరి 3 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క దంపతులను బుధవారం హైద్రాబాద్‌లోని తన నివాసంలో నాచగిరి దేవాలయ ఈఓ అన్నపూర్ణ, ఆలయ సిబ్బంది, అర్చకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి చిత్రపటంతో పాటు స్వామివారి ప్రసాదాలను అందజేసి సత్కరించారు.



బట్టి విక్రమార్క దంపతులకు జ్ఞాపికను అందజేస్తున్న ఈఓ అన్నపూర్ణ



మాట్లాడుతున్న ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్

## ప్రారంభమైన ఇగ్నెట్ ఫెస్ట్ పోటీలు

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణ సమీపంలోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాలలో రీజినల్ లెవల్ పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఇగ్నెట్ పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్ హాజరై పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గిరిజన గురుకుల పాఠశాల ఆధ్వర్యంలోఈ పోటీలు ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. పోటీలకు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ చెందిన గురుకుల పాఠశాలలకు చెందిన 439 మంది బాలికలు, 461 మంది బాలురు గురుకుల విద్యార్థులు పల్గొన్నారు. ఈ పోటీల్లో 22 రకాల పోటీల్లో పాల్గొని వారి నైపుణ్యాలను ప్రదర్శించనున్నారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి శ్రీనివాస్ గుప్త, కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బిక్షమయ్య, అధ్యాపకులు వెంకటయ్య, సుధీంద్ర, కళ్యాణీ, శ్రీనివాస్, చార్లెస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్‌వోసి అందజేత

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం చిలిపిచెడ్ మండలం బండపోతుగల్ గ్రామానికి చెందిన బూదెమ్మ అనారోగ్యంతో కొద్ది రోజులుగా బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం 2 లక్షల రూపాయిల ఎల్‌వోసిని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల శ్రీనివాస్‌గుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, చిలిపిచెడ్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

**తెలంగాణ రైతు రక్షణ సమితీ జిల్లా గౌరవ అధ్యక్షుడు మైసయ్యయాదవ్**

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:** యాసంగి పంట పెట్టుబడి సాగు కోసం రైతన్నలు రైతుబంధు కోసం ఎదురు చూస్తున్నారని వారికి వెంటనే వారి ఖాతాలో రైతుబంధు నిధులను జమ చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితీ మెదక్ జిల్లా గౌరవఅధ్యక్షులు అక్కమొల్ల మైసయ్యయాదవ్ పేర్కొన్నారు. బుదవారం నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఅసెంబ్లీ ఎన్నికల సమయంలోనే నిదులు విడుదలకు అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమకాలేదని చెప్పారు. ఎన్నికల పూర్తయి ఓట్ల ఫలితాలు కూడ వచ్చాయని రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిందని అయినప్పటికి ఇంకా రైతులకు రైతుబంధు సాయం అందలేదని తెలిపారు. రైతుబంధు సాయం అందక రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కొందరు రైతుల పంటల పెట్టుబడుల కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చుకునే పరిస్థితి దాపురించిదన్నారు. తద్వార అప్పుల కు వడ్డీలు ఎక్కువ చెల్లించవల్సి వస్తుందని అన్నారు. దీంతో రైతులకు ఎన్నో ఇబ్బందులు ఉంటాయన్నారు. రైతులు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్నందున వెంటనే రైతులకు రైతుసాయం క్రింద రైతుబంధు, రైతుభరోసా నిదులను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మదన్‌రెడ్డికి మెదక్ ఎంపి టికెట్టు ఇవ్వాలి

**చిప్పల్‌తుర్తి ఎంపిటీసి సంధ్యరాణి చత్రునాయక్**

**నర్సాపూర్, జనవరి 3.ప్రభాతవార్త:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ తరపున ఎంపిగా పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి అధిష్ఠానం అవకాశం కల్పించాలని చిప్పల్‌తుర్తి ఎంపిటీసి సంధ్యారాణి చత్రునాయక్ కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మెదక్ ఎంపి టికెట్టు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కేటాయించకుంటే నర్సాపూర్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మాట ఇచ్చిన ప్రకారం మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సిట్టింగ్ స్థానాన్ని వదులుకున్న గొప్ప త్యాగమూర్తి అని గుర్తు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతారెడ్డి గెలుపుకోసం మదన్‌రెడ్డి అహర్నిషలు ఎంతో కృషి చేశారన్నారు. నర్సాపూర్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో నిర్వహించిన సభల్లో కూడ మాజీ మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్ లు ఎమ్మెల్యే టికెట్టు త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కి మెదక్ ఎంపి టికెట్టు ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. వారు నర్సాపూర్ ప్రజలకు ఇచ్చిన ప్రకారం మెదక్ ఎంపి టికెట్టును మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కే కెటాయించాలని చిప్పల్‌తుర్తి ఎంపిటీసి సంధ్యరాణి చత్రునాయక్ కోరారు.

## మాదకద్రవ్యాల వినియోగాన్ని నిర్మూలనకు ఉక్కుపాదం మోపండి

**-పెండింగ్ కేసులను సత్వరమే పోలీస్ అధికారులు పరిష్కారం చూపాలి**

**-ఏసిపి కార్యాలయంలో సమీక్ష సమావేశంలో వాసాల సతీష్**

**హుస్నాబాద్, జనవరి3, ప్రభాతవార్త**

గంజాయి, కోకైన్, మార్ఫిన్ లాంటి మాదకద్రవ్యాలను సమూలంగా పోలీస్ అధికారులు ఉక్కుపాదం మోపి సమూలంగా అరికట్టాలని దీంతో పాటు తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌లలో పరిషాకరం కాకుండా ఉన్న కేసులను త్వరితిగతిన పరిష్కారం చూపాలని హుస్నాబాద్ ఏసిపి పరిధిలోని హుస్నాబాద్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హుస్నాబాద్ ఏసిపి కార్యాలయంలో హుస్నాబాద్, కోహెడ. అక్కన్నపేట, పోలీస్ అధికారులు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్, కోహెడ ఎస్ఐ తిరుపతి, అకన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు సతీష్ కుమార్ ఆదేశాలు జారీ చేస్తూ ప్రధానంగా మాదకద్రవ్యాల నిరోధానికి ఉక్కుపాదం మోపుతూ అరికట్టాలని అన్నారు. ఇందుకోసం నిరదతరం గస్తీని తీవ్రతరం చేయాలని రికార్డుల్లో ఉన్న పాత నేరస్థులపై నిఘా కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. హుస్నాబాద్ పట్టణం మూడు .ఇల్లాల సరిహద్దులో ఉన్నదని ఇందుకోసం కరీంనగర్, వరంగల్, జనగామ తదితర జిల్లాల నుండి రవాణా కాకుండా చూసుకోవాలని ఉపదేశించారు. మహిళల నుండి వచ్చే ఫిర్యాదుల విషయంలో తక్షణమే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్ పాల్గొనగా హుస్నాబాద్‌కు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా ప్రభుత్వ భూమిలో ఈత చెట్ల పెంపకం

**షాబాద్, జనవరి 3, ప్రభాతవార్త :**

ప్రభుత్వం భూమిలో అక్రమంగా పెంచుతున్న ఈత చెట్లు పెంపకాన్ని నిలిపివేయాలని చందన్‌వెల్లి గ్రామస్థులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు షాబాద్ తహసీల్దార్ చిన్నప్పలనాయుడుకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చందన్‌వెల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.190లో సుమారు రెండు ఎకరాల భూమిలో ప్రైవేట్ వ్యక్తులు ఈత చెట్లు పెంచుతున్నారని, వెంటనే అధికారులు వారిపై చర్యలు తీసుకుని ఈ అక్రమ పెంపకాన్ని నిలిపివేయాలన్నారు. గ్రామస్థులు చేవెళ్ల స్వామి, వేమారెడ్డి, ఆంజనే యులు, బాలకృష్ణయ్య, సత్తయ్య, రాం చెంద్రయ్య, జంగయ్య, వరప్రసాద్, రంగయ్య తదిత రులు ఉన్నారు.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం తహసీల్దార్

ప్రభుత్వ భూమిని చట్టవిరుద్దంగా ఎవరు ఆక్రమించిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈత చెట్లు పెంచుతున్న పొలాన్ని సర్వే చేసి, ప్రభుత్వ భూమి అని తేలితే వెంటనే సంబంధిత వ్యక్తులపై తీసుకుని భూమిని స్వాదీనం చేసుకుంటామన్నారు.



రాయిలాపూర్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆంజనేయులు



ఆనెగుంటలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



సరాపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి సతీష్



కొర్పోల్‌లో దరఖాస్తులు తీసుకుంటున్న తహసీల్దార్ ఈశ్వర్‌రాణి



అమీన్‌పూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్‌చైర్మన్ పాండురంగారెడ్డి



కొల్చారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత సోమన్నగారి లక్ష్మీరవీందర్‌రెడ్డి

# ‘ప్రజా పాలన’ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కౌడిపల్లి, జనవరి 3, ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఆంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ప్రజా పాలనలో భాగంగా రాయిలాపూర్, నాగసాన్‌పల్లి, పీర్లతండా, పీర్యాతండా తదితర గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాయిలాపూంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభలో తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుండి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు నేరుగా స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు అంగనీవాడీ కేంద్రాల ద్వారా పొందిన దరఖాస్తులను తప్పులు లేకుండా నింపి అధికారులకు ఇచ్చి రశీదులను తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి రాజు నాయక్, ఎంపిడిఓ శ్రీనివాసు, డిప్యూటి తహశీల్దార్ తారబాయి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శశికళ, లక్ష్మి, ఐకెపి సంగమేశ్వర్, ఏఈ కోటేశ్వర్, ఆర్ఐ శ్రీహరి, గ్రామ సర ్పంచ్ ఏల్లం, కుర్మ శేఖులు, శ్రీజ గణేష్, లచ్యనాయక్, పంచాయతీ కార్యదర్శులు, అంగనీవాడి కార్యకర్తలు, గ్రామస్థులు తదితరలు పాల్గొన్నారు.

### దరఖాస్తులను పరిశీలించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:**

మండలంలోని ఆనెగుంట గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభలో ప్రజలు అందచేసిన దరఖాస్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు 5 పథకాలను పొందేందుకు దరఖాస్తులు అందచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, సర్పంచ్ చిన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజీ సర్పంచ్‌లు జగదీష్, హనుమన్న, జగన్నాథ్, అశోక్, శ్రీనను, కృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

### సరాపల్లి ప్రజాపాలన సభ...

**పుల్కల్, జనవరి 3, ప్రభాతవార్త:**

మండలంలోని సరాపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ప్రజలు అందచేసిన దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి సతీస్ స్వీకరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తులను అందించాలని సూచించారు. 6వ తేదీవరకు ప్రజలు దరఖాస్తులను అందించే అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సతీష్ సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వర్ రాణి, సర్పంచ్ ఝూన్సీ లక్ష్మీబాయి హనుమంతరావు, ఎంపిఒ శ్రీకాంత్ గౌడ్, ఏఈఓ చైత్య, ఆర్ఐ నాగరాజు, ఆరోగ్యశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ప్రజల సంక్షేమానికే ప్రజా పాలన

**చౌటకూరు, జనవరి 3, ప్రభాతవార్త:**

పేదల సంక్షేమానికే ప్రజా పాలన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఈశ్వర్‌రాణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొర్పోల్‌లో ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకునేందుకు విధిగా ధరఖాస్తులను అందచేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్, ఎంపిఓ శ్రీకాంత్‌గౌడ్, ఏఈఓ చైతన్య ముకుందం, ఎంపిటిసి సభ్యులు వీరగౌడ్ పాల్గొన్నారు.

### అమీన్‌పూర్‌లో...

**అమీన్‌పూర్, జనవరి 3 ప్రభాతవార్త:**

అమీన్‌పూర్ మున్సిపల్ 13వ వార్డుపరిధిలో మల్లారెడ్డి నగర్‌కాలనీ సొసైటీ ఆఫీస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్‌చైర్మన్ నరసింహాగౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ లావణ్య శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలకు అమలులో భాగంగా వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జి. శశిధర్‌రెడ్డి, మల్లారెడ్డినగర్ కాలనీ నుంచి లక్ష్మీకాంతరావు, చుక్కారెడ్డి, రామచంద్రారెడ్డి, వందనపూరి కాలనీ మనోహార్, కృష్ణా యాదవ్, అప్పారావు, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొల్చారంలో...

**కొల్చారం, జనవరి 3 ప్రభాతవార్త:**

రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అందచేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీరవీందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అన్నారు. బుధవారం వరిగుంతం, సీతారంతండా, వసూరంతండా, దేవుని వెంకటాపూర్ గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలను వారు పరిశీలించారు. ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందాలనే ఉద్దేశంతోనే ప్రజల వద్దకు ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని, ఈ నెల 6వ తేదీ వరకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గఫార్‌మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ ప్రభాకర్, అంగన్‌వాడీటీచర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, సర్పంచి ఉమా శ్రీకాంత్, ఉప సర్పంచి విజయ్‌గౌడ్, సీనియర్ నాయకులు అరిగె కిష్టయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచనపల్లి శ్రీరాములు, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, అల్లి చందు, విఠల్‌గౌడ్, గౌస్‌బాయ్, అష్రాఫ్, వరిగుంతం, సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విందు భోజనాలు వద్దు...డిఏల ఎరియర్సే ముద్దు

**-టిఎస్ఆర్‌టిసి టిఏయంవి రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి**

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 3, ప్రభాతవార్త:**

ఈ నెల 3వ తారీఖు నుంచి 10వ తేదీ రకు రాష్ట్రంలోని ప్రతి టిఎస్ ఆర్టీసి డిపోలో దశల వారిగా వింధు భోజనాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించిన టిఎస్ఆర్టీసి యండి సజ్జనార్ వెంటనే వింధు భోజనాల కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని టిఎస్ఆర్‌టిసి టిఏయంవి రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి సూచించారు. తమకు వింధు భోజనాలు వద్దని, తమకు రావాల్సిన 8 డిఏల ఏరియర్స్‌ను వెంటనే విడుదల చేసి సంక్రాంతి కానుకగా ఇవ్వాలని బుధవారం టిఎస్ఆర్‌టిసి టిఏయంవి రాష్ట్ర కార్యదర్శి పల్లె కృష్ణమూర్తి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్‌టిసి అభ్యున్నతికి చిత్తశుద్దితో కృషి చేస్తున్న తమకు ఇవ్వాల్సింది విందులు కాదని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఆర్‌టిసి ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు, యాజమాన్యాల వైఖరి కారణంగా గతంలో ఆర్‌టిసి నష్టాలో కూరుకుపోయి సకాలంలో వేతనాలు కూడా ఇవ్వకున్నా సంస్థను కాపాడుకునేందుకు ఆకలి, బాధలతో విధులు నిర్వహించామని గుర్తు చేశారు. తమ దీర్ఘకాల సమస్యలను 2017, 2021 వేతన సవరణలు, వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని, ఉద్యోగులపై అధికారుల వేధింపులు ఆపాలని, 2013 వేతన సంవరణల బకాయి బాండుల మొత్తలను వడ్డీతో సహా చెల్లించాలని, పిఎఫ్, సిసిఎస్ సంస్థలను యాజమాన్యం వాడుకున్న సొమ్మును వెంటనే జమ చేసి రుణాలను పెట్టుకున్న వారికి దశల వారిగా ఇవ్వాలని, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వింధులు ఆపేసి తమ సమస్యలను పరిష్కరించాలని కృష్ణమూర్తి సూచించారు.

## ప్రవేశ పరీక్ష గోడపత్రిక ఆవిష్కరణ

**యాచారం జనవరి3, ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల శంషా బాద్ ప్రిన్సిపల్ కూకట్ల యాదయ్య నాయకత్వంలో ఉపాధ్యాయులందరూ పాల్గొని 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.... 2023-2024 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేయడానికి అర్హులని ఎస్సీ, ఎస్టీ, బిసి జనరల్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు, ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష 11 ఫిబ్రవరి 2024న ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు జరుగుతుందని దరఖాస్తులను 6 జనవరి 2024వరకు ఆన్‌లైన్‌లో సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలను ,ప్రభుత కార్యాలయాలను ,గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అన్ని చోట్ల గోడపత్రికలను అంటించి విస్తృత ప్రచారాన్ని కల్పించి అర్హులను అప్లై చేసుకునే విధం గా చేయాలని కోరారు. మీ సేవా లేదా ఏదైనా ఇంటర్నెట్ సెంటర్‌లో దరఖాస్తు చేసుకో వడానికి ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ప్రస్తుతం 4వతరగతి చదువుతున్న స్టడీ సర్టిఫికేట్ బోనఫైడ్ సర్టిఫికేట్, మొబైల్ నెంబర్ నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పట్టించుకోవాలి

**-బిజెపి మండల అధ్యక్షుడు రవీందర్**

**యాచారం జనవరి3, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలోని సర్వే నెంబర్19 అసైన్‌మెంట్ ల్యాండ్‌లో కంకర మిషన్ వేయడానికి గత 4 సంవత్సరాలుగా మైనింగ్ వ్యాపారులు విశ్వప్రయత్నం చేస్తున్నారని. స్థానికులు ఎంత చెప్పిన వినకుండా జేసిబిలు తెప్పించి మిషన్ వేయడానికి ప్రయత్నం చేస్తే స్థాని కులు అడ్డుకోవడంతో కేసులు పెటిస్తూ భయాబ్రాంతులకు గురి చేశారని బిజెపి మం డల అధ్యక్షుడు రవీందర్ పేర్కొన్నారు. బుధవారం మైనింగ్ వేయడానికి కంప్రెజర్ బండి, బండలను పగలకొడ్డానికి మెటిరియల్ లేబర్ ఉండడానికి షెడ్డూ వేయడం జరిగిందని అన్నారు. గతంలో రెండు సార్లు మైనింగ్ వ్యాపారి మీద యాచారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అయిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. గతంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలను కలిసి వివరించడం జరిగిందని వారు సానుకూలంగా స్పందించా రన్నా రు. త్వరలో స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కంకర మిషన్ ఏర్పాటును రద్దు చేయించాలని గ్రామస్థులు వేడుకున్నారు.

## సైబర్ క్రైంపై అవగాహన పెంచుకోవాలి

**యాచారం జనవరి3, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్‌పైన అవగాహన పెంచుకోవాలని పలువురు అధికారులు పేర్కొన్నారు. బుధవారం యాచారం మండల పరిధి లోని చౌదర్‌పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్య త, సైబర్ క్రైమ్‌పై కళాకారుల బృందం చే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ....ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరస్తుల మాటలను నమ్మి వారికి మన వివరాలు అందిస్తే మనం మోసాలకు గురువుతామని ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారులు, కళాకారుల బృందం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సంకల్ప యాత్రకు పోలీసు రక్షణ కోరిన బీజేపి నాయకులు

**మర్పల్లి జనవరి 3ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న వికసిత్ భరత్ సంకల్ప యాత్ర మండలంలో వివిద గ్రామాల్లో నిర్వహి స్తున్న సమయంలో కొంత మంది అలరు ముకలు మద్యం మత్తులో వచ్చి అడ్డగిస్తున్నారని దానికి పోలీ సు వారి సహకారం కావాలని బుదవారం నాడు మర్పల్లి ఎస్ఐని శ్రీధర్‌రెడ్డిని బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం, శ్రీమత్‌కుమార్ రఘుపతిరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు కోరా రు. మండలంలో శాంతి భద్రత విషయంలో ప్రశాంత వాతావరణంగా కొనసాగు తున్నందున ఎస్ఐకి శాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్‌పిజి గ్యాస్ వినియోగదారుల వద్దకే వచ్చి కెవైసీ చేయాలి

**కందుకూరు, జనవరి 3, ప్రభాతవార్త:**

ఎల్‌పిజి గ్యాస్ కెవైసి కార్యక్రమం ప్రజలకు కత్తిమీద సాములా మారింది. కెవైసి చేయించుకోవాలని వార్తలు వ్యాపించడంతో గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు గ్యాస్ ఎజెన్సిలవద్దకు క్యూకడుతున్నారు. కెవైసి చేయించుకోవడంలో అలస్యమయితే ఏదో జరిగిపోతుందని అందోళన అవగాహన లేని ప్రజలు వేకువజామునుండే మారుమూల ప్రాంతాలనుండి రవాణా వాహనాలను అద్దెకు తీసుకుని జట్లు జట్లుగా తరలివెలుతున్నారు. తెల్లారే సరికే గ్యాస్ ఏజెన్సిలవద్ద బారులు తీరుతున్నారు. ఈ ఎల్‌పిజి గ్యాస్ కెవైసి దేనికోసం అన్న అలోచన ఎవ్వరికి తెలియక పోయినా పక్కింటి వారు చేయించుకున్నారన్నా అదుర్దాతో ఎవరికివారు అందోళనతో పరుగులు పెడుతున్నారు. గ్యాస్ ఏజెన్సిల వద్దకు ప్రతిరోజు వందల సంఖ్యలో తరలి వస్తున్న ప్రజలకు సకాలంలో కెవైసి పనులు పూర్తిచేసి పంపించడానికి నిర్వాహకులు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయలేక పోవడంతో ఎల్‌పిజి వినియోగదారులు రోజుల తరబడి ఏజెన్సిలవద్దకు పరుగులు పెట్టక తప్పడంలేదు. కందుకూరు, మహేశ్వరం మండలాలకు సంబం దించిన గ్రామాల వారికి ఇండియన్‌గ్యాస్ రుమాఏజెన్సి కార్యాలయం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నది. మారుమూల ప్రాంతాల ప్రజలకు మహేశ్వరం వెల్లి రావడానికి సరైన రవానా సౌకర్యాలు లేవు. ఎన్నో వ్యయప్రయాసలకు ఒర్చి అక్కడికి చేరుకునే ప్రజలకు అక్కడ కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడంతో గ్యాస్ ఏజెన్సి కేంద్రాలకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్యాస్ వినియోగదారులు అవేద వ్యక్తం చేస్తున్నారు. కూలీనాలీ చేసుకుని జీవనం సాగించే ప్రజలకు కేవైసీ కార్యక్రమం గుదిబండగా మారిందని దినసరికూలీ మానుకుని వ్యయప్రయాసలకు ఓర్చి వెలితే అక్కడ పని జరుగుతుందన్న గ్యారంటీ లేదని ఎల్‌పిజి గ్యాస్ వినియోగ దారలు వాపోతున్నారు. ఈ గ్యాస్ మంజూరి పత్రాలు మహిళల పేరుపైన ఎక్కువగా ఉండడంతో మహిళలు కెవైసి చేయించుకోవడానికి నరకయాతన పడవలసి వస్తుందని వాపోతున్నారు. రుమా ఏజెన్సిం కేంద్రం వద్ద రద్ది పెరగడంతో అదనపు కౌంటర్‌లను ఏర్పాటు చేయకపోవడంతో రోజు గలా టా జరగడం గలాటా జరుగుతుందని ఉన్న ఒక్క కౌంటర్‌ను మూసి వేస్తు ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తున్నారని మహిళలు వాపోతున్నారు. ఇప్పటికైె నా ఏజెన్సింలు అదనపు కౌంటర్‌లను ఏర్పాటుచేయాలని కందుకూరు, మహేశ్వరం మండల కేంద్రాలలో వేరువేరుగా కౌంటర్‌లను ఏర్పాటు చేయాలని ఎల్‌పిజి గ్యాస్ వినియో గదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వినియోగదారులపట్ల సానుకూలంగా వ్యవహరించాలని వినియో గదారులు కోరుతున్నారు.

## సావిత్రి బాయిపూలే ఆశయాలను కొనసాగించుదాం

**-డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత నారాయణదాస్**

**చేవెళ్ళ, జనవరి 3, ప్రభాతవార్త :** సామాజిక విప్లవ మూర్తి సావిత్రి బాయి పూలేఅశయాలను కోసం నిరతంతరం పనిచేస్తామని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత కడమంచి నారాయణదాస్ అన్నా రు. బుదవారం చేవెళ్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాల అవరణలో సావిత్రి బాయి పూలే 193 జయంతిని పురస్కరించుకుని అమె విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత కడమంచి నారాయణదాస్ మాట్లాడుతూ దేశంలో మెజార్టీ ప్రజలకు సకల హక్కులు నిషేధం, ద్వితీయ శ్రేణి పౌరురాలుగా అణిచివేతకు గురైన ఓ మహిళ నాగరికపు సమాజాన్ని నిర్మించినడానికి నానా కష్టాలు అవమానాలు భరించిందని, మనుషులు అందరూ సమానులేనని చాటడానికి తన జీవితంను దారదాత్తం చేసిన మహోన్నత మూర్తి అన్నారు. అమె ఆశయాలు నిరంతరం కొనసాగించే విధంగా పోరాడుతామన్నారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భక్తుల చెంతకు అయోధ్య రాముని అంక్షితలు

**ఆమనగల్లు, జనవరి03, ప్రభాతవార్త:** అయోధ్య రాముల వారి పవిత్రమైన అక్షింతలు భక్తుల చెంతకు చేరుతున్నాయి. హిందూ సంఘాల నేతలు, శ్రీరాముని భక్త బృంధం ఇంటింటికి తిరుగుతూ అక్షింతలను భక్తులకు పంపిణి చేస్తున్నారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు ఉదయ్‌నగర్ కాలనీలోని నల్లాలబావి ప్రాంతంలో బుధవారం కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్, దొంతు సత్యనారాయణ, నారాయణగౌడ్, చలిచీమల పెంటయ్య, మనోహర్‌లు ఇంటింటికి తిరుగుతూ అంక్షిత లు పంపిణి చేశారు. గుర్రం రాజు, తల్లోజు శ్రీను, తల్లోజు అశోక్, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## మొక్కవోని దీక్షతో ముందడుగు వేస్తూ..

**నందిగామ, జనవరి 3 ప్రభాతవార్త :** నందిగామ మండలానికి చెందిన కార్మిక నేత రైతు నాయకుడు కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా పేరున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీకి కృషి చేస్తూ అందరి మన్నలను అందుకుంటున్నారు. పువ్వు పుట్టగానే పరిమలిస్తుందన్న చందనంగా రాజకీయాల్లో అంచలంచలుగా ఎదుగుతూ ఉమ్మడి మండలాల్లో ఐఎన్టీయుసి కార్మిక నేతగా కాంగ్రెస్ వాధిగా ఎదిగి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారిలో రాంరెడ్డి ముందువరుసలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏ కార్యక్రమం చేపట్టిన ముందుండి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారు.

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గెలుపు కోసం ..

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపుకోసం అవిశ్రాంతంగా భగీరథ ప్రయత్నం చేసి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి పార్టీ అభివృద్ధి కోసం అహర్ని శలు శ్రమిస్తున్న జిల్లెల్ల రాంరెడ్డి సేవలను గురించి రాష్ట్ర కాంగ్రెస్ హైకమాడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు రాంరెడ్డి సేవలను మరింత వినియోగించుకునేలా నామినేటెడ్ పదవి కట్టబెట్లాలని మండల ప్రజ లు ఆశీస్తున్నారు.

## అన్నదాన ప్రభువులే శరణమయ్యప్ప

**-సేవా మూర్తిని సన్మానించిన అయ్యప్ప స్వాములు**

**నందిగామ జనవరి3, ప్రభాతవార్త :** కఠిన ఉపవాస దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి ముక్తిని పొందారు. రంగాపూర్ గ్రామానికి చెందిన జాకారం లక్ష్మణ్, నవపేట్ రాజశేకర్ గౌడ్ ఆధ్వ ర్యంలో శబరిమల యాత్రలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా తాటిగడ్డ తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గురుస్వామి జెట్టావత్ లక్ష్మణ్ నాయక్ సొంత ఖర్చులతో స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఇదిలా ఉంటే 18సార్లు అయ్యప్ప మాల వేసి శబరిమలై వెళుతున్న గురుస్వామి జింకల నాగేందర్ దైవ దర్శనం ప్రశాంతంగా సాగాలని అయ్యప్పను కోరుకున్నారు. ఇదిలా ఉండగా నందిగామ మండలం మేకగూడ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు రాజు ముదిరాజ్, అయ్యప్ప స్వాములకు 41రో జుల పాటు హనుమాన్ దేవాలయంలో అన్నదానం నిర్వహించినందుకు ఆయనను మేకగూడ అయ్యప్ప భక్తులు ఘనంగా సన్మానిం చారు. గురుస్వాములు గోపాల్, మేక్కం రాజు, డాక్టర్ జంగయ్య, శేఖర్, రమేష్, తదితరులు ఉన్నారు.

### అభివృద్ధికి గణనీయమైన పురోగతిని అందిస్తుంది

శామిర్‌పేట జనవరి3, ప్రభాతవార్త : వృద్ధి ఆవిష్కరణల పట్ల దృఢమైన నిబద్ధతతో కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వెర్సుని ఇండియా అహ్మదాబాద్‌లో తన కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా భారత దేశాభివృద్ధికి తన నిబద్ధతలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. గ్లోబల్ సీఈవో హెంక్ ఎస్‌డిజోంగ్, ఇండియా సీఈఓ గుల్బహార్ తౌరానీల సమక్షంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. నిబద్ధతను ఇది పటిష్టం చేస్తున్నట్లు వెల్లడించారు.


ఆర్డీఓకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సిపిఎం నాయకులు

## ప్రజాపాలన దరఖాస్తుల్లో యువ వికాసంను చేర్చాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అతిమేల మాణిక్**

**నారాయణఖేడ్, జనవరి 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తు ఫారాల్లో రేషన్ కార్డు, ఇంటి స్థలం,యువ వికాసం పేర్లను పొందుపర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్యం డిమాండ్ చేశారు. బుధవారం ఆర్డీఓ వెంకటేష్‌కు సీపీఎం నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రజలందరికీ ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలం వచ్చే విధంగా దరఖాస్తుల్లో ఆప్షన్ లేదని తక్షణమే క్రాలాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వృద్ధాప్య పెన్షన్‌కు ఎవరు నమోదు చేసుకోవాలో వయస్సు నిర్దిష్టంగా లేదని అన్నారు. రైతు భరోసాపై యువ వికాసం ఆప్షన్‌ను కూడా ఈ ఆరు గ్యారంటీల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అరుణ్, రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్, నారాయణఖేడ్ డివిజన్ నాయకులు పవన్, అంబేద్కర్ సంఘం నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ


నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహీరాబాద్‌శాఖ సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం ఆవిష్కరించారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన విశ్రాంత ఉద్యోగులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ తమకు రావాల్సిన డిఎ బకాయిలు, పెండింగ్‌లో ఉన్న బిల్లులను సకాలంలో ఇప్పించేలా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని ఎమ్మెల్యే మాణిక్‌రావుతో వినతి చేశారు. విశ్రాంత ఉద్యోగుల భవనం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను సేకరించి త్వరగా నిర్మాణానికి అవసరమైన చర్యలుతీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి పటేల్ రాజేందర్‌రావు, కోశాధికారి రమేష్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ బస్వరాజ్, నారాయణరెడ్డి, మల్లేశం, బహబూబ్‌గౌరి, శామేల్, చంద్రశేఖర్, షరీఫ్, అజిం,నర్సింగ్‌రావు, తాజుద్దీన్, మారుతి,విజయలక్ష్మి, మోజస్, బాగారెడ్డి, ఇబ్రహిం,రాచయ్య, ఖాద్రీ, మండల కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ డీలర్లు నిబంధనలు పాటించాలి : ఏవో


కుకునూరుపల్లిలో ఫర్టిలైజర్ షాపును పరిశీలిస్తున్న ఎఒ ప్రియదర్శిని

**కొండపాక, జనవరి 3, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండల కేంద్రం లోని ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం ఉమ్మడి మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె దుకాణాదారులతో మాట్లాడుతూ అమ్మే ప్రతి వస్తువుకు రసీదు పుస్తకంలో రాయాలన్నారు. కంపెనీకి సంబంధించిన సమాచారం, వస్తువు తయారైన తేదీ, ఎక్స్‌పెయిరీ తేదీ, బ్యాచ్ నెంబర్ కలిగిన పిసిలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## కేంద్రం తీరుపై లారీ డ్రైవర్ల నిరసన


నిరసన తెలుపుతున్న లారీ డ్రైవర్లు

**పెద్దశంకరంపేట, జనవరి 3 ప్రభాతవార్త:** ప్రమాదం జరిగినప్పుడు వాహన డ్రైవర్ ఆ ప్రదేశం విడిచిపోతే అతనికి 10 ఏళ్ల జైలు, రూ.7 లక్షల జరిమానా విధించేలా నిబంధన తీసుకొచ్చిన కేంద్రం తీరుపై పెద్దశంకరంపేటలో లారీ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం పెద్దశంకరంపేట బస్టాండ్ నుండి ఠాణా వరకు నిరసన ర్యాలీ చేపట్టి నిబంధన ఎత్తివేయాలని కోరారు. ఏడాదికి ఒక డ్రైవర్ రూ.1 లక్ష కూడా సంపాదించలేని స్థితిలో ఉంటారని, ఇలాంటి కఠిన నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో హుస్సేన్, యాదుల్, దన్‌రాజ్, మౌలానా, హమీద్, వీరాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 18, 19 తేదీల్లో వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శన

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి3 ప్రభాతవార్త:** ఈ నెల 18, 19వ తేదీల్లో జిల్లాస్థాయి వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శనను ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహిస్తున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన అంశం సమాజం కోసం సైన్స్, సాంకేతిక, ఉప అంశాలు ఆరోగ్యం, పర్యావరణ అనుకూల జీవనశైలి, వ్యవసాయం, కమ్యూనికేషన్, రవాణా, కంప్యూటేషనల్ థింకింగ్ అని వివరించారు. పై అంశాలలో విద్యార్థులు రూపొందించిన ఎగ్జిబిట్స్, మోడల్స్‌ను ఈ నెల 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ఫార్మ్.జీఎల్ఈ/9ఈఎన్‌డీయూహెచ్‌వీబీఈఏజీఎఫ్‌వైవైక్యూఎస్ 6 లింక్ ద్వారా పంపాలన్నారు. 6-8 తరగతుల వారు జూనియర్ విభాగంలో, 9-10 తరగతుల వారు సీనియర్ విభాగంగా పరిగణిస్తారన్నారు. అన్ని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి ఎగ్జిబిట్స్‌ను రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అదనపు సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారికి రాజిరెడ్డిని 8328599157 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలి

**-టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 3 ప్రభాతవార్త :** గత నవంబర్, డిసెంబర్ నెలల్లో సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రెండు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, పద్మారావులు డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు చదువు బోధిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్ పాఠశాలల ఉద్యోగులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పండుగల పూట ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కనీసం వేతనం కూడా చెల్లించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారికి వెంటనే రెండు నెలల జీతాలు చెల్లించాలని శ్రీనివాస్‌రావు, పద్మారావులు డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి


కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న బిజెపి నాయకులు

**పెద్దశంకరంపేట, జనవరి 3 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆరెపల్లిలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్థులకు ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా వివరించారు. బడుగు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడం కోసం పీఎం జన్‌ధన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవనజ్యోతి భీమా యోజన తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. మహిళల సాధికారత కోసం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమానికి భరోసానిస్తూ పీఎం కిసాన్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా ఆహార భద్రత భరోసా కింద పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ నోడల్‌అధికారి వినయ్ కుమార్, సర్పంచి రుక్మిణి బాయ్, మండల వైద్యాధికారులు వేదశ్రీ, వేదాద్రి,వైద్యసిబ్బంది సాయిలు, యాదయ్య, వెటర్నరీ సిబ్బంది మహేందర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అజ్మత్, మండల బీజేపీ నాయకులు బండల శ్రావణ్ కుమార్, మంగళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఐఐటి డైరెక్టర్‌తో సమావేశం అయిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## ఐఐటి డైరెక్టర్‌కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు

**కంది, జనవరి 3, ప్రభాతవార్త:** కంది ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్‌తో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌కు ఎమ్మెల్యే నూతన సంవత్సర 2024 శుభాకాంక్షలు తెలిపారు. ఐఐటీ పరిసర గ్రామాల్లోని యువతతో పాటు నియోజకవర్గంలోని యువకులు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలపై ఎమ్మెల్యే డైరెక్టర్‌తో ప్రత్యేకంగా చర్చించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు, ప్రభాకర్, కృష్ణ గౌడ్, మోహన్‌రెడ్డి, తదితరుల పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నారాయణఖేడ్, జనవరి 3 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట గ్రామానికి చెందిన మన్యమ్మ భర్త లక్ష్మయ్య కొంత కాలంగా అనారోగ్యంతో ఉండగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ.1,50,000 మంజూరయ్యాయి. బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు.

## విద్యుత్ సదస్సులో 25 దరఖాస్తులు


విద్యుత్ సదస్సులో దరఖాస్తులను స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

**అల్లాదుర్గం, జనవరి 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వారు 25 ధరఖాస్తులను అధికారులకు అందచేసినట్లు మండల విద్యుత్ అధికారి శివాజీ పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ స్థంభాల కొరకు, లూప్ లైన్ల విద్యుత్ వైర్ల కోసం ధరఖాస్తులు చేసుకున్నారన్నారు. ప్రజలు అందచేసిన ధరఖాస్తుల్లో పేర్కొన సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఏఈ శివాజీ, లైన్ ఇన్స్‌పెక్టర్ నవాజ్‌లు పేర్కొన్నారు.

## ప్రజా సేవకే రాజకీయ అరంగేట్రం : జ్యోతిపండాల్

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** ప్రజా సేవ చేసేందుకే రాజకీయ అరంగేట్రం చేసినట్లు సంఘ సేవకురాలు, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నియోజకవర్గ కన్వీనర్ జ్యోతిపండాల్ పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే 193వ జయంతి సందర్భంగా జ్యోతి పండల్‌కు సావిత్రి బాయి పూలే పురస్కారం అందించారు. పొలిటీషియన్, సోషల్ వర్కర్, ఫిలాన్‌త్రోపిస్ట్, ఫెమినిస్ట్ కేటగిరిలతో పాటు జహీరాబాద్ పట్టణంలో పలు సేవ కార్యాక్రమాలు నిర్వహిస్తూ ముందుకు పోతున్న జ్యోతి పండాల్‌కు అవార్డును అందచేశారు. ఈ సందర్భంగా జ్యోతిపండాల్ మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు ప్రత్యక్ష రాజకీయ అరంగ్రేటం చేసినట్లు గుర్తు చేశారు. 6 మాసాల నుంచి జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసినందుకుగాను ఈ పురస్కారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా సేవ చేసేందుకు సహకరించిన నియోజకవర్గ ప్రజలకు జ్యోతి పండాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## చెరువులో పడి యువకుడి మృతి

**చిన్నశంకరంపేట,జనవరి 3,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు చెరువులోపడి ఓ యువకుడు మృతిచెందిన సంఘటన మండల పరిధి సూరారంలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పొచమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. సాయంత్రం ఆమె అంత్యక్రియలలో గ్రామస్తులతో పాటు రాజు(28) పాల్గొన్నాడు. అంత్యక్రియలు ముగిశాక స్థానికంగా ఉన్న చెరువులో స్నానం చేసి వెళ్తుండగా రాజు, దుస్తులు, బూట్లు చెరువు గట్టుపై కనిపించాయి. సోదరుడు స్వామికి సమాచారం అందించగా చెరువులో గాలించగా ఆచూకీ లభించలేదు. బుధవారం చెరువులో మృత దేహాన్ని వెలికితీశారు. మృతుడికి భార్య శిరిష ఉన్నారు.

## సెంట్రింగ్ దొంగల అరెస్టు

**చిన్నశంకరంపేట, జనవరి 3,ప్రభాతవార్త:** సెంట్రింగ్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కుతరలించినట్లు ఎస్ఐ నారాయణ బుధవారం తెలిపారు. ఎస్ఐ నారాయణ తెలిపిన కథనం ప్రకారం...వారం రోజుల క్రితం మండల పరిధిలోని మడూర్,చెన్నాయిపల్లి, కొర్విపల్లి గ్రామాల్లోని భవన నిర్మాణాలకు ఉపయోగించే సెంట్రింగ్ డబ్బాలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం చిన్నశంకరంపేటలోని పద్మనాభస్వామిగుట్టవద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, సెంట్రింగ్ డబ్బాలతో వెళ్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. వాహనంలో ఉన్న మాసాయిపేటకు చెందిన సోహెల్, అంబాజీపేటకు చెందిన చంద్ర శరత్ ప్రసాద్, చందాపూర్‌కు చెందిన ప్రశాంత్‌లను విచారించగా డబ్బాలను దొంగిలించినట్లు అంగీకరించారు. నిందితులపై తూప్రాన్,శివ్వంపేట,వెల్దుర్తి, మెదక్, భూంపల్లి, దౌల్తాబాద్ మండలాల్లో వారిపై మొత్తం 11 చోరీ కేసులు నమోదు అయినట్లు ఎస్ఐ తెలిపారు. సెంట్రింగ్ డబ్బాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వివరించారు.


సీజ్ చేసిన సెంట్రింగ్ డబ్బాల వాహనం


పుల్‌కుర్తిలో ప్రజాపాలన సభలో పాల్గొన్న ఎంపిడిఓ షాజులుద్దీన్

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**మనూర్, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఎంపిడిఓ షీజులుద్దీన్ పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రజలు ఈ నెల 6వ తేదీవరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి ఇమ్రాన్, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని రాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో తహసీల్దార్ మల్లేష్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి


మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య

**చిన్నశంకరంపేట, జనవరి 3,ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు తెచ్చుకున్నారని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె పోచయ్య అన్నారు. బుధవారం మండల పరిధి చందంపేటలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. సావిత్రి బాయి పూలే గొప్పతనాన్ని, చేసి సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థినిలు ఉపాధ్యాయురాలు లక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్, శంకర్,మల్లేష్, వినయ్ సాగర్‌లు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు


రాజర్షిషాకు నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఆనంద్‌కుమార్

**మెదక్ అర్బన్, జనవరి3 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లును బుధవారం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మెదక్ మండల అధ్యక్షులు భిక్షపతి, నర్సాపూర్ మండల అధ్యక్షులు సుధాకర్, మెదక్ పట్టణ అధ్యక్షులు అజమ్, నాయకులు నర్సింలు, గోవర్ధన్‌రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్**


నారాయణపూర్‌లో దరకాస్తును స్వీకరిస్తున్న శ్రీనివాస్

**నర్సాపూర్, జనవరి 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభహస్తంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. గ్రామసభకు హాజరైన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టి న ఆరుగ్యారంటీల పథకాలను ప్రజలకు చేరవేసేందుకుఈ గ్రామ సభలను నిర్వహిస్తుందన్నారు. ఈ మేరకు అసలైన అర్హులకు ఈ సంక్షేమ పథకాలు అందించాలన్న ఉద్దేశంతో ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఈ ప్రజాపాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోని దరఖాస్తులను ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, ఎంపిడివో మార్టిన్‌లూథర్, గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమాఅబుబాయ్, ఎంపిటిసీ శ్రీనివాస్‌గుప్త, మండల వ్యవసాయశాఖ అధికారి అనిల్‌కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్, ఏపిఎం గౌరిశంకర్, కాంగ్రెస్ నాయకులు గుర్రాల మల్లేషం, అశోక్, దేవిసింగ్,ఉప సర్పంచ్ దుర్గాగౌడ్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, సిసి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


సావిత్రిబాయికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

## సావిత్రి బాయి పూలేకు ఘన నివాళులు

**జహీరాబాద్, జనవరి 3, ప్రభాతవార్త:** సావిత్రి బాయి పూలే 103వ జయంతి వేడుకలను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ భర్త మహాత్మా జోతిరావు పూలే అడుగుజాడల్లో నిమ్నజాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అన్నారు. కార్యక్రమంలో ఝురాసంగం జడ్పీటిసి సభ్యులు వినీల నరేష్, మాజీ మండల అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్‌పాటిల్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, పట్టణ అధ్యక్షులు శివప్పా, యువ నాయకులు మిథున్ రాజ్, ఎంపిటిసి సభ్యులు షకీల్, గణేష్, చంద్రయ్య, లక్ష్మీకాంత్, శ్రీనివాస్, రత్నం, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా లోకానికే ఆదర్శం సావిత్రిబాయి పూలే


సావిత్రీ బాయి పూలే జయంతిని జరుపుకుంటున్న అధ్యాపకులు

**సంగారెడ్డి టౌన్, జనవరి 3, ప్రభాతవార్త:** మహిళా లోకాలనికి సావిత్రి బాయి పూలే ఆదర్శంగా నిలిచారని ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల(ఎ)లో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలోక సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సావిత్రి బాయి చిత్రపటానికి పూజలు నిర్వహించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే సావిత్రిబాయి వన్నె తెచ్చారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రమీలా, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ విజయ్,డాక్టర్ సుమతిదేవి, డాక్టర్ మంజుశ్రీ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ పద్మజ, డాక్టర్ అభిజిత్, శివదీప్తి, లయన్స్ క్లబ్ లయన్ రామప్ప, అధ్యాపకులు శ్రావణి, అన్నపూర్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహంతప్ప, జెక్యూఏసి కన్వీనర్ విశ్వేశ్వర వర్మ, పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాల అధ్యపకులు, కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి


సావిత్రిబాయిపూలే జయంతివేడుకల్లో పాల్గొన్న బీసీ సంఘం నాయకులు

**రామాయంపేట, జనవరి 3, ప్రభాతవార్త :** రామాయంపేట సబ్‌డివిజన్ కేంద్రంలో బుధవారం సావిత్రిబాయిపూలే 193వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే ఫౌండర్ పోచమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పెద్దఎత్తున హాజరై ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ భర్త మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడలో నడిచి ఎంతో మందికి విద్యను అందించిన గొప్ప త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, యువజన సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు వైఎస్ వెంకట్, చింతల శేఖర్, చింతల స్వామి, అల్లాడి వెంకట్, దండు శివ, భూమ కిషన్, సుంకోజు దామోదర్, ఎనిశెట్టి అశోక్, దోమకొండ శ్రీనివాస్, పాతూరి రాజు, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**


సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

**రామాయంపేట, జనవరి 3, ప్రభాతవార్త :** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.సావిత్రిబాయిపూలే 193వ జయంతి సందర్భంగా రామాయంపేటలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆమె చేసిన త్యాగాలను నెమరువేసుకున్నారు. అనంతరం పల్లె రామచంద్రగౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయుల్లో ఒకరని, గొప్ప సంఘ సంస్కర్త, కవి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బైరం కుమార్, సీనియర్ నాయకుటు మామిడి సిద్దరాములు, విద్యాసాగర్, మేఘమాగారి శంకరయ్య, పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు తౌరియా నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గావు భాస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**మోర్గిలో...**

**నాగల్‌గిద్ద, జనవరి 3, ప్రభాతవార్త:** మండలంలోని మోర్గి గ్రామంలోని మోడల్ పాఠశాలలో బుధవారం సావిత్రి బాయ పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ అక్షరాలు తెలియని కుటుంబంలో జన్మించిన సావిత్రిబాయ పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు అందించి మహానీయురాలిగా మారారని పేర్కొన్నారు. మహిళల చదువు కొరకు పోరాడిన దీరురాలు సావిత్ర బాయి పూలే అని కొనియాడారు. సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.


సావిత్రి బాయి పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం